# 259

II

Total No. of Questions – 32
Total No. of Printed Pages – 4

Regd. No.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | |

**Part – III**
**COMMERCE, Paper – II**
**(Telugu Version)**

**Time : 3 Hours]** **[Max. Marks : 100**

**PART – I (Marks – 50)**

**SECTION – A**

ఏవైనా రెండు ప్రశ్నలకు 40 పంక్తులకు మించకుండా సమాధానములు వ్రాయుము. 2 × 10 = 20

1. భీమా సూత్రాలను వివరింపుము.
2. స్టాక్ ఎక్స్చేంజిని నిర్వచించి, దాని విధులను చూపండి.
3. వినియోగదారుల రక్షణ చట్టం, 1986 క్రింద వినియోగదారుని సమస్యల పరిష్కారానికి యంత్రాంగంను వివరించండి.

**SECTION – B**

ఏవేని నాలుగు ప్రశ్నలకు 20 పంక్తులకు మించకుండా సమాధానములు వ్రాయండి. 4 × 5 = 20

4. ఎంట్రప్రెన్యూర్ యొక్క ఏవైనా ఐదు విధులు వివరింపుము.
5. ఎంట్రప్రెన్యూర్‌కి, ఎంట్రప్రెన్యూర్‌షిప్‌కి మధ్యగల సంబంధాలను వివరించండి.
6. విదేశీ వర్తకము అనగా నేమి ? వివిధ రకాల విదేశీ వర్తకాలను తెలుపుము.
7. ప్రత్యేక ఆర్థిక మండలి యొక్క లాభాలను తెలుపుము.
8. భారతదేశ రోడ్ల రకాలను తెలపండి.
9. ప్రాథమిక మరియు ద్వితీయ మార్కెట్‌ల మధ్యగల తేడాలు ఏవి ?

**SECTION – C**

ఏవైనా ఐదు ప్రశ్నలకు 5 పంక్తులకు మించకుండా సమాధానములు వ్రాయుము. 5 × 2 = 10

10. ఎంట్రప్రెన్యూర్ యొక్క ఒక లక్షణం వివరించండి.
11. ఎంట్రప్రెన్యూర్ రకాలను వ్రాయండి.
12. టోకు వర్తకుడు నిర్వించుము.
13. మొబైల్ బ్యాంకింగ్ ను నిర్వచించుము.
14. పైపు లైన్లు నిర్వచింపుము.
15. డి మెటీరియలైజేషన్ అనగా నేమి ?
16. సెన్సెక్స్ (SENSEX)
17. వినియోగదారుని అర్థం తెలపండి.

## PART – II (Marks – 50)
## SECTION – D

క్రింది ప్రశ్నకు సమాధానము వ్రాయండి. $1 \times 20 = 20$

18. 3 : 2 నిష్పత్తిలో లాభ - నష్టాలను పంచుకొనే భాను మరియు ప్రసాద్‌లు భాగస్తులు. 31 మార్చి 2015 నాడు వారి ఆస్తి – అప్పుల పట్టి ఈ విధంగా వుంది.

| అప్పులు | | మొత్తం రూ. | ఆస్తులు | మొత్తం రూ. |
|---|---|---|---|---|
| ఋణదాతలు | | 28,000 | చేతిలో నగదు | 3,000 |
| మూలధనాలు : | | | బ్యాంకులో నగదు | 23,000 |
| భాను | 70,000 | | ఋణగ్రస్తులు | 19,000 |
| ప్రసాదు | 70,000 | 1,40,000 | భవనాలు | 65,000 |
| | | | ఫర్నిచరు | 15,000 |
| | | | యంత్రాలు | 13,000 |
| | | | సరుకు | 30,000 |
| | | **1,68,000** | | **1,68,000** |

పై తేదీన వారు దిగువ షరతులతో దీపక్ ను 1/3 వంతు వాటాకు భాగస్తునిగా చేర్చుకొంటున్నారు.

(a) ఫర్నిచరు మరియు సరుకును 10 % తగ్గించాలి.

(b) భవనాల విలువ రూ. 20,000 ల మేరకు పెరుగుతుంది.

(c) 5% సంశయాత్మక బాకీల కొరకు ఏర్పాటు చేయాలి.

(d) దీపక్ రూ. 50,000 ల మూలధనము మరియు రూ. 30,000 లు గుడ్‌విల్‌ను తీసుకురావలెను.

అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారుచేసి, నూతన ఆస్తి - అప్పుల పట్టి చూపండి.

## SECTION – E

ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానము వ్రాయండి. $1 \times 10 = 10$

19. జనవరి 1, 2012 నాడు హైదారాబాద్‌లోని గోపి రూ. 30,000 ల విలువ గల సరుకును మద్రాసులోని సుధీర్‌కు కన్‌సైన్‌మెంట్‌పై పంపినాడు. గోపి రవాణా మరియు ఇతర ఖర్చులు నిమిత్తం రూ. 2,000 చెల్లించినాడు. ఏప్రిల్ 1, 2012 నాడు సుధీర్ ఈ దిగువ వివరాలతో అకౌంటు సేల్స్ పంపినాడు.

(a) 50% సరుకును రూ. 22,000 లకు అమ్మినాడు.

(b) సుధీర్ ఖర్చులు రూ. 1,200.

(c) సుధీర్ అమ్మకాలపై 5% కమీషన్ పొందుతాడు.

సుధీర్ తాను చెల్లించవలసిన మొత్తంనకు బ్యాంకు డ్రాఫ్టును జతపరిచినాడు.

గోపి పుస్తకాలలో అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.

20. బాలాజి ట్రస్టుకి చెందిన వసూళ్ళు - చెల్లింపుల ఖాతా 31-12-2008 నాటివి. ఆదాయ - వ్యయాల ఖాతాను తయారు చేయండి.

| వసూళ్ళు | మొత్తం రూ. | చెల్లింపులు | మొత్తం రూ. |
|---|---|---|---|
| To ప్రారంభ నిల్వ | | By జీతాలు | 4,800 |
| నగదు | 200 | " అద్దె | 500 |
| బ్యాంకు | 1,600 | " స్టేషనరీ, పోస్టేజి | 200 |
| " చందాలు | | " సైకిల్ కొనుగోలు | 300 |
| 2007 | 500 | " ప్రభుత్వ బాండ్లు | 3,000 |
| 2008 | 8,300 | " పేద విద్యార్థులకు సహాయం | 2,000 |
| 2009 | 600 | " మగింపు నిల్వలు : | |
| " పెట్టుబడుల అమ్మకం | 2,000 | " నగదు | 300 |
| " పాత పర్నిచరు అమ్మకం | 300 | " బ్యాంకు | 2,400 |
| (పుస్తకపు విలువ రూ. 400) | | | |
| | **13,500** | | **13,500** |

సర్దుబాట్లు :

(a) 2008 సంపత్సరమునకు ఇంకనూ రావలసిన చందాలు రూ. 700.

(b) ప్రభుత్వ బాండ్లపై రావలసిన వడ్డీ రూ. 100

(c) చెల్లించవలసిన అద్దె రూ. 60.

## SECTION – F

ఏవేని రెండు ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి : **2 × 5 = 10**

21. సంధ్య మార్చి 1, 2014 తేదీన రూ. 14,000 సరుకులను రాజేశ్వరికి అమ్మి, ఆమెపై ఆ మొత్తానికి 2 నెలల బిల్లును రాసింది. రాజేశ్వరి ఆ బిల్లును ఆమోదించి సంధ్యకు అందజేసింది. ఆ బిల్లును వెంటనే సంధ్య సంవత్సరానికి 12% చొప్పున తన బ్యాంకులో డిస్కౌండు చేసింది. గడువు తేదీన రాజేశ్వరి బిల్లును ఆదరించింది.

సంధ్య పుస్తకాలలో అవసరమైన చిట్టా పద్దులు వ్రాయండి.

22. సునీత ట్రేడర్స్ వారు జనవరి 1, 2011 తేదీన ఒక పాత యంత్రాన్ని రూ. 72,000 లకు కొనుగోలు చేసి, వెంటనే రూ. 8,000 మరమ్మత్తుల కోసం ఖర్చు చేసి ఆ యంత్రాన్ని స్థాపించారు. సరళరేఖా పద్ధతి ప్రకారం సంవత్సరానికి 10% తిరుగుదలను ఏర్పాటు చేస్తున్నారు. జూన్ 30, 2013 తేదీన ఆ యంత్రాన్ని రూ. 50,000 లకు అమ్మడం జరిగింది. ప్రతి సంవత్సరం సంస్థ పుస్తకాలను డిశంబరు 31 తో ముగిస్తారని భావిస్తు యంత్రం ఖాతాను తయారు చేయండి.

23. వాటాల జారీ పద్ధతులను వివరించండి.

24. మిస్టర్ గణేష్ తన ఖాతా పుస్తకాలను ఒంటి పద్దు విధానములో నిర్వహిస్తున్నాడు. వివరాలు అనగా :

01-01-2013 నాటి మూలధనం రూ. 40,000

సంవత్సరంలో సొంత వాడకాలు రూ. 15,000

31-12-2013 నాటి మూలధనం రూ. 45,000

కొత్తగా ప్రవేశపెట్టిన మూలధనం రూ. 6,000

పై వివరాల నుండి గణేష్‌కు వచ్చిన లాభం లేదా నష్టాన్ని లెక్కించండి.

## SECTION – G

ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి. **5 × 2 = 10**

25. ధృవీకరణ ఖర్చులు గురించి వివరించండి.

26. తరుగుదలకు గల రెండు కారణాలు ఏవి ?

27. అకౌంటు సేల్స్ అనగా నేమి ?

28. రాబడి వ్యయం అనగా నేమి ? ఉదాహరణలతో వివరింపుము.

29. M, N లు 1 : 2 నిష్పత్తిలో లాభ - నష్టాలను పంచుకొనే భాగస్తులు. వారు 'O' ను భాగస్తునిగా భవిష్యత్తు లాభాలలో 1/4 వంతు వాటా ఇచ్చుటకు నిర్ణయించారు. నూతన లాభ - నష్టాల నిష్పత్తిని లెక్కించండి.

30. అవీకృత మూలధనం అనగా నేమి ?

31. రెడి-టు-యూస్ అక్కౌంటింగ్ సాఫ్ట్‌వేర్.

32. ఒంటి పద్దు విధానానికి, జంట పద్దు విధానానికి గల రెండు తేడాలను వ్రాయండి.